# నర్సరీలపై నిర్లక్ష్యం

**నిర్వహణ పట్టని అధికారగణం**

- మండలంలో రెండు లక్షల మొక్కల టార్గెట్
- నీటి వసతి,గ్రీన్ మ్యాట్ షెడ్స్ ఏర్పాటు చేయని వైనం
- ఎండకు ఎండిపోతున్న మొక్కలు
- పర్యవేక్షణ లోపంపై ప్రజల మండిపాటు




ఎల్కపల్లి నర్సరీలో ఎండల తీవ్రతకు ఎండిపోతున ్న మొక్కలు

పెంచికల్ పేట్, మార్చి 23: రాష్ట్రం పచ్చదనంతో నిండాలని కేసీఆర్ ప్రభుత్వం హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసింది. వాటిలో పెరిగిన మొక్కలను ప్రభుత్వ కార్యాలయాలు, పల్లె ప్రకృతివనాలు ,శ్మశాన వాటికలు, డంప్ యార్డ్స్, ఎవెన్యూ ప్లాంటేషన్స్, క్రీడా ప్రాంగణాలు, రహదారులకు ఇరువైపులా నాటించింది. ఇంటింటికీ ఆరు మొక్కల చొప్పున అందించింది. అవి ఇప్పుడు ఏపుగా పెరిగి పచ్చదనాన్ని, నీడనందిస్తున్నాయి.

అదేవిధంగా ఈ ఏడాది కూడా ఎన్ఆర్ఈజీఎస్ నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. మండలంలో 12 గ్రామపంచాయతీల పరిధిలో రెండు లక్షల మొక్కలు టార్గెట్ పెట్టుకొని నర్సరీలను నిర్వహిస్తున్నారు. కానీ వాటికి సరైన నీటి వసతి, ఎండల తీవ్రత నుంచి రక్షించేందుకు గ్రీన్ మ్యాట్ షెడ్లను ఏర్పాటు చేయక పోవడంతో మొక్కలు ఎండిపోతున్నాయి. జూన్ నాటికి ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్‌ను అధికారు లు చేరుకొని మొక్కలను అందిస్తారా.. లేదా అనే సందేహం ప్రజల్లో నెలకొన్నది. వాటి సంరక్షణ పట్ల బాధ్యత వహించాల్సిన ఎంపీడీవో, ఏపీవో, ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నర్సరీల సంరక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### సంరక్షణ చర్యలు తీసుకుంటున్నాం..

మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా నర్సరీలను నిర్వహిస్తున్నాం. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొ ని నీటి కొరత లేకుండా చూస్తాం, నర్సరీలపైన గ్రీన్ నెట్స్ ఏర్పాటు చేయిస్తాం. ప్రభుత్వం నిర్దేశించిన టార్గెట్ ప్రకారం జూన్ నాటికి మొక్కలను అందించేలా చర్యలు తీసుకుంటాం. మొక్కల సంరక్షణకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. **-సతీశ్,ఏపీవో, పెంచికల్ పేట్**

### మొక్కలను కాపాడాలి



మండల కేంద్రంలోని పీహెచ్‌సీ ఆవరణలో ఏర్పాటు చేసిన నర్సరీలో సరైన నీటి వసతి, గ్రీన్ మ్యాట్ షెడ్స్ లేవు. అధికారుల పర్యవేక్షణ లోపంతో మొక్కలు ఎండల తీవ్రతకు ఎండిపోతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మొక్కల రక్షణ కోసం గ్రీన్ మ్యా ట్ షెడ్స్ ఏర్పాటు చేయాలి.

**-సాయి కృష్ణ, ఎల్కపల్లి**



## బాధిత రైతులను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న

ఆసిఫాబాద్, మార్చి 23: జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన అకాల వర్షాతో మిర్చి, మక్క, వేరుశనగ, జొన్న తదితరల పంటలకు నష్టం వచ్చిందని రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి కుశన రాజన్న డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంట చేతికి వచ్చే సమయంలో భారీ వర్షాలు కురవడంతో చింతలమానేపల్లి, బెజ్జూర్, కౌటాల, దహెగం, సిర్పూర్ టీ తదితర ప్రాంతాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. 9 వేల ఎకరాలు నష్టపోయినట్లు అంచనా వేసినట్లు తెలిపారు. ఎకరాకు రూ. 20 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, దీంతో పాటు రుణ మాఫీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గొడిసెల కార్తీక్, నాయకులు గెడాం టికానంద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజన్న

## హోలీ సంబురాలు

రెబ్బెన, మార్చి 23: మండల కేంద్రంలోని ఎస్వీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ముందస్తు హోలీ సంబురాలు నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.



ముందస్తు సంబురాల్లో పాల్గొన్న విద్యార్థులు



పెంచికల్ పేట్: దరోగపల్లిలో అన్నప్రాసన చేయిస్తున్న సిబ్బంది



చింతలమానేపల్లి: రణవెల్లిలో సీమంతం జరిపిస్తున్న సిబ్బంది

# పోషకాహారం తీసుకోవాలి

- ఐసీడీఎస్ సిబ్బంది, అంగవాడీ టీచర్లు పిలుపు

పెంచికల్ పేట్, మార్చి 15: గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ హసీనా తెలిపారు. మండలంలోని దరొగపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషణ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సీమంతం, అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం, పాలు, గుడ్లు, ఇతర సరుకులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహారంతో రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు తిరుపతమ్మ, సరోజ, అబ్దుల్ నిషా, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

దహెగాం,మార్చి23: చిరుధాన్యాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని సీడీపీవో సురేఖ అన్నారు. దహెగాంలోని అంగన్‌వాడీ కేంద్రం 4లో శనివారం పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. వివిధ రకాల కూరగాయలు, చిరుధాన్యాలు ప్రదర్శించడంతో పాటు వంటలను తయారు చేసి అందించారు. అనంతరం సీడీపీవో మాట్లాడుతూ రాగులు, కొర్రలు, సజ్జలుతో పాటు వివిధ రకాల పప్పుదినుసుల్లో మంచి పోషకాలు ఉంటాయన్నారు. సూపర్‌వైజర్ అనసూర్య, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, మమత, తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి, మార్చి 23: మండలంలోని బెండార, ఇందాని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లు ఉమాదేవి, రాధ, చంద్రకళ, భాగ్య, లక్ష్మి, జ్యోతి ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా ఆహార సమతుల్యాన్ని పాటించాలని గర్భిణులు, బాలింతలకు సూచించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం కృపావాణి, ఏడబ్ల్యూటీఎస్ రోజా, తదితరులు పాల్గొన్నారు.



కౌటాలలో అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

కౌటాల, మార్చి 23: గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే రక్తహీనత, ఇతర అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టొచ్చని ఐసీడీఎస్ సీడీపీవో విజయలక్ష్మి సూచించారు. మండలంలోని గురుడుపేట అంగన్‌వాడీ సెంటర్(2)లో పోషణ్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డలు కూడా ఆరోగ్యంగా పుడుతారని తెలిపారు. గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన మిల్లెట్స్ గురించి వివరించారు. పుట్టిన బిడ్డకు తప్పకుండా తల్లి పాలు తాగించాలన్నారు. నలుగురు గర్భిణులకు శ్రీమంతం, నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసం, 6 నెలలు నిండిన ఇద్దరు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి-ఎంపీవో రాజేశ్, పీహెచ్ఎన్ రేణుక, హెచ్ఎం నందరాం, ఏఎన్ఎం పుణ్యబాయి, కార్యదర్శి సునిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షాకీర బేగం, కౌటాల సెక్టార్‌లోని అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు..

చింతలమానేపల్లి, మార్చి 23: మండలంలోని రణవెల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శంకరమ్మ గర్భిణులు, బాలింతలతో పాటు కిశోర బాలికలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పోషకాహారాలతో పాటు స్థానికంగా లభించే జొన్నలు, సజ్జలు , రాగులు మొదలగు పోషకాలు ఉన్న చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. దీంతో గర్భిణులు, బాలింతలతో రక్తహీనత తగ్గి ఆరోగ్య వంతంగా ఉంటారని అన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీవో అధ్యక్షురాలు రూప, శ్రీలత, శోభ, జయలక్ష్మి, అనిత, భారతి, రోజా, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

బెజ్జూర్, మార్చి 23: మండలంలోని సలుగుపల్లి, మర్తిడి, లంబాడీగూడ అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కరుణ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతం జరిపించారు. అనంతరం సూపర్‌వైజర్ కరుణ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార పదార్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కృష్ణవేణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.



వాంకిడిలో అన్నప్రాసన చేయిస్తూ..


నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-AII

SERVICES

★మీరు కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? మీ కేసులు మీరే వాదించుకోండి. మేము మీకు న్యాయ సలహాలు ఇస్తాము. GLS, L.B.Nagar, Hyd. 7893011777.
NT-311873-AII

NAME CHANGE

★Mohammed Iqbal, S/o. Mohammed Imamuddin H.No. 2-3-167, Nizamuddin colony, Sirpur Kagaznagar Mandal Kumaram Bheem Asifabad, TS. my name was changed as MOHAMMED IQBALUDDIN.
NTK-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679 నిర్మల్: 91827 77671, 91827 77677


# డిమాండ్లు నెరవేర్చకుంటే దీక్ష కొనసాగిస్తాం

- యాజమాన్యం మొండి వైఖరి సరికాదు
- లారీలను అడ్డుకుంటాం
- లారీ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్న కిషోర్ బాబు



లారీ అసోసియేషన్ భవనం ఎదుట దీక్ష చేస్తున్న లారీ అసోసియేషన్ అధ్యక్షుడు, ప్రతినిధులు

కాగజ్‌నగర్, మార్చి 23: తమ డిమాండ్లు నెరవేర్చకుంటే దీక్ష కొనసాగిస్తామని లారీ యజమానుల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన లారీ అసోసియేషన్, సిర్పూర్ పేపర్ మిల్లు యాజమాన్యం మధ్య రోజు రోజుకూ వివాదం ముదురుతున్నది. 18 రోజులుగా సమ్మె చేసినా జేకే యాజమాన్యం స్పందించకపోవడంతో, శనివారం లారీ అసోసియేషన్ భవనం ఎదుట అధ్యక్షుడు వెన్న కిషోర్ బాబు ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు దిగారు. జడ్పీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు క్రిష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రావి శ్రీనివాస్, సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి ముంజం ఆనంద్, ప్రజా సంఘాల నాయకులు నిరహార దీక్షకు మద్దతు తెలిపి లారీ అసోసియేషన్‌కు సంబంధించిన న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి కల్పించేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 13 రకాల రాయితీలు కల్పించి పేపర్ మిల్లు తెరిపించిందన్నారు. కాని జేకే మిల్లు యాజమాన్యం స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నదని ఆరోపించారు. సుమారు 250 మంది స్థానిక కార్మికులకు ఇప్పటికీ ఉపాధి కల్పించలేదన్నారు. కొద్ది రోజులుగా సమ్మె చేసినప్పటికీ పేపర్ మిల్లు యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తూ లారీ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. యాజమాన్యం ఇలాగే మొండి వైఖరితో ఉంటే పేపర్ మిల్లు నుంచి పేపర్ బయటకు పోనివ్వమని, ముడి సరుకు లారీలు మిల్లుకు రానివ్వమని స్పష్టం చేశారు. ఇక్కడ లారీ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖయ్యూం, జనరల్ సెక్రెటరీ మోయినొద్దీన్, ట్రెజరర్ రాజేందర్, పాషా, శంకర్, ముబీన్ ఉన్నారు.

## కుమ్రంభీం ప్రాజెక్టులో యువకుడి మృతదేహం లభ్యం

ఆసిఫాబాద్,మార్చి 23: మండలంలోని కుమ్రంభీం ప్రాజెక్టులో శనివారం యువకుడి మృతదేహం లభ్యమైనట్లు సీఐ సతీశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లారం గ్రామపంచాయతీ పరిధిలో కంచరగూడకు చెందిన బోయిన రాజుకుమార్(28) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈ నెల 19న ఆటోలో ఇంటి నుంచి కుమ్రంభీం ప్రాజెక్టుకు వెళ్లాడు. రెండు రోజుల పాటు ఇంటికి తిరిగి రాలేదు. దీంతో యువకుడి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శనివారం ప్రాజెక్టులో రాజు మృతదేహం కనిపించడంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. రాజు కొన్ని రోజులుగా తాగుడుకు బానిసగా మారాడు. తల్లిదండ్రులు మందలించడంతో ప్రాజెక్టులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలి

- రామగుండం సీపీ ఎస్.శ్రీనివాస్
- మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ సరిహద్దు జిల్లాల పోలీసులతో సమావేశం

మంచిర్యాల ఏసీసీ, మార్చి 23 : మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులు సమన్వయంతో పనిచేసి పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగేలా కృషిచేయాలని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గడ్చిరోలి ఎస్పీ క్యాంపు ఆఫీస్‌లో కార్యాలయంలో గడ్చిరోలి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అంకిత్ గోయల్‌తో మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసులు మూడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లోని మార్గాల్లో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా తనిఖీలు చేస్తూ మూడు రాష్ట్రాల పోలీసులు పరస్పరం సమాచార వ్యవస్థను సమన్వయం చేసుకుంటూ సాఫీగా ఎన్నికలు సాగేలా చూడాలన్నారు. సరిహద్దులో వున్న సమస్యాత్మకమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. భద్రతా చర్యలు పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాల కట్టడి, కేసుల విషయంలో ఒకరికొకరు సహకరించుకుందామని కోరారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇరురాష్ట్రాల అధికారులు చర్చించారు. ఈ సమావేశంలో ఇరు రాష్ట్రాల జిల్లాల పోలీసు అధికారలు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జిల్లా పోలీస్ అధికారులు

## ఉత్తమ సిబ్బందికి అభినందనలు



అభినందిస్తున్న అదనపు ఎస్పీ ప్రభాకర్

ఆసిఫాబాద్, మార్చి 23: జిల్లా కేంద్రంలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో వారం రోజులుగా గ్రే హౌండ్స్ ప్రత్యేక శిక్షణలో ఉత్తమ ప్రతిభ చూపిన సిబ్బందికి అదనపు ఎస్పీ ప్రభాకర్ పురస్కారాలను అందజేశారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం వివరించారు. శిక్షణ అనేది విధి నిర్వహణలో మెళకువలు నేర్పుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ రాణాప్రతాప్, పట్టణ సీఐ సతీశ్, ఆర్ఐ అడ్మిన్ పెద్దన్న, గ్రే హౌండ్స్ ఆర్ఎస్ఐ సంజీవ్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 30 వరకు పింఛన్ల పంపిణీ

ఆసిఫాబాద్,మార్చి 23: ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులకు అందించే ఆసరా పింఛన్లను ఈ నెల 30 వరకు అందించనున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి సురేందర్ శనివారం ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు నేరుగా సంబంధిత పోస్టాఫీస్‌కు వెళ్లి పింఛన్ పొందవచ్చని తెలిపారు. పింఛన్ కోసం దళారులను నమ్మవద్దని సూచించారు.

# అధికారులపై చర్యలు తీసుకోవాల్సిందే..

- ఏటిగూడ గ్రామస్తుల డిమాండ్
- రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా
- లస్మయ్యను కొట్టలేదు: ఎఫ్ఆర్వో
- పోలీసులకు ఇరువర్గాల ఫిర్యాదు

బెజ్జూర్, మార్చి 23 : గ్రామానికి చెందిన తలండి లస్మయ్యను కొట్టిన అటవీ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ఏటిగూడ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. బెజ్జూర్ రేంజ్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. లస్మయ్యకు చెందిన చేనులో షాపు(షెడ్)ను అటవీ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారని, ఆయనకు బతుకుదెరువు లేకుండా చేశారని గ్రామస్తులు మండిపడ్డారు. దీనిపై ఎఫ్ఆర్వో దయాకర్‌ను సంప్రదించగా, లస్మయ్య హక్కుపత్రం పొందిన పోడుభూమిలో షాపు ఏర్పాటు చేసుకున్నాడని, దానిని తొలగించాలని గతంలోనే నోటీసులు జారీ చేశామని తెలిపారు. తొలగించక పోవడమే కాకుండా షాపు వెనుకాల అటవీ అధికారులు వేసిన బౌండరీ పిల్లరును మూసివేస్తూ షాపును (విస్తరణ) విస్తరించబోగా, అడ్డుకున్నామని చెప్పారు. లస్మయ్యను కొట్టలేదని తెలిపారు. షాపు విస్తరణ కోసం లస్మయ్య సిద్ధంగా ఉంచుకున్న కర్ర సామగ్రిని మాత్రం అటవీ అధికారులు రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. రేంజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల విధులకు ఆటంకం కలిగించిన గ్రామస్తులపై పోలీసులకు శనివారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా, తనపై దాడి చేసిన ఎఫ్ ఆర్వోతో పాటు ఇద్దరు ఎఫ్ బీవోలు అనిత, సంఘదీప్‌పై చర్యలు తీసుకోవాలని లస్మయ్య కూడా పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



బెజ్జూర్‌లోని రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏటిగూడ గ్రామస్తులు

## ఆకట్టుకున్న కుస్తీ పోటీలు..



కుస్తీ పోటీలను తిలకిస్తున్న ప్రజలు

కెరమెరి, మార్చి 23: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా శనివారం సాయంత్రం నిర్వహించిన కుస్తీ పోటీలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కుస్తీ పోటీల్లో పాల్గొనేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారితో పాటు మహారాష్ట్ర నుంచి మల్లయోధులు తరలివచ్చారు. గంటన్నర పాటు కుస్తీ పోటీలు పోటాపోటీగా సాగాయి. రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలను కెరమెరితో పాటు పక్క మండలాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎంతో ఆసక్తిగా చూశారు. ఏటా నిర్వహించే వేంకటేశ్వర స్వామి జాతరలో కుస్తీ పోటీలు ఏర్పాటు చేయడం ప్రత్యేక ఆకర్షణగా మారింది.

## ఎన్నికల సమన్వయకర్తగా ఎమ్మెల్సీ దండె విఠల్

కుమ్రం భీం ఆసిఫాబాద్, మార్చి 23 (నమస్తే తెలంగాణ): పార్లమెంట్ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ ఎన్నికల సమన్వయ కర్తగా ఎమ్మెల్సీ దండె విఠల్‌ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం నియమించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీని ముందుకు నడిపించడంతో పాటు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులను ఎన్నికలకు సంసిద్ధ చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు విజయం కోసం కృషి చేయనున్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీ కార్యర్తలను, శ్రేణులను కలుపుకొని లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు.

### సరిహద్దు గ్రామాల్లో పర్యటన

కెరమెరి, మార్చి 23: తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు గ్రామాల్లో ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్, తహసీల్దార్ దత్తు ప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ గోడాం సంతోష్ కుమార్‌తో కలిసి పర్యటించారు. ఏప్రిల్ 19న మహారాష్ట్ర, మే 13న తెలంగాణ లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో శనివారం పరందోలి, ముకదాంగూడలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, కావాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లను చేసుకోవాలని తహసీల్దార్‌కు సూచించారు.

### ముగిసిన కబడ్డీ పోటీలు

కెరమెరి, మార్చి 23: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీలు శనివారం ముగిశాయి. 22 జట్లు పాల్గొనగా, పోటీలు ఆద్యంతం హోరాహోరీగా సాగాయి. ఇందులో టీఎంకే 7స్టార్ జట్టు విజేతగా నిలవగా ద్వితీయ స్థానంలో వెంకటేశ్వర(లక్షెటిపేట్) జట్టు, తృతీయ స్థానంలో ఆదివాసీ నగర్ జట్టు కైవసం చేసుకుంది. ప్రథమ విజేతగా నిలిచిన క్రీడాకారులకు రూ. 21వేల నగదును ఎంపీపీ పెందోర్ మోతీరాం, తాలీం ఖాన్ అందించారు. రూ. 15వేల ద్వితీయ బహుమతిని ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ మండలాధ్యక్షుడు కుమ్రం భీంరావు, తృతీయ బహుమతి రూ.7777 నగదును మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పెందోర్ ఆనందరావు అందజేశారు. జాతర నిర్వహణ కమిటీ సభ్యులు కోవ దేవరావు, ఎల్లప్ప, దండుగుల శ్రీనివాస్, పెందోర్ శ్రీనివాస్, నాయకులు సిడాం ధర్ము, జగన్నాథ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### బాధ్యతల స్వీకరణ

పెంచికల్ పేట్, మార్చి 23: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవోగా పెద్దాపూడి ఆల్బర్ట్ బాధ్యతలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుంచి బదిలీపై ఇ క్కడికి వచ్చారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన గంగా సింగ్ ఇక్కడే ఎంపీవోగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎం పీడీవో ఆల్బర్ట్‌ను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభా కాంక్షలు తెలిపారు. ఎంపీవో గంగా సింగ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, మార్చి 23: రెబ్బెన మండలంలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని రెబ్బెన జడ్పీటీసీ వేముర్ల సంతోష్ పేర్కొన్నారు. పలు గ్రామాల్లో రైతులకు వట్టివాగు కెనాల్ ద్వారా నీరందించాలని, అదేవిధంగా బస్టాండ్‌లు నిర్మించాలని శనివారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించారు. మండలంలోని నక్కలగూడ, పుంజుమేరగూడ, రెబ్బెన, ఇందిరానగర్, ఎడవెల్లి గ్రామాల్లోని పంట పొలాలకు డీ-9, డీ-10 కెనాల్ ద్వారా వట్టివాగు నీరందేలా చర్యలు తీసుకోవాలని, రెబ్బెన, గోలేటి ఎక్స్‌రోడ్, తక్కలపల్లి వద్ద బస్టాండ్‌లు నిర్మించాలని కోరినట్లు పేర్కొన్నారు.

### కాగజ్‌నగర్‌లో కల్తీ మద్యం పట్టివేత

కాగజ్‌నగర్, మార్చి 23 : పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తా సమీపంలోని మద్యం దుకాణంలో శనివారం ఎస్టీఎఫ్ఈఎస్ అధికారి అంజిరెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. ఓ మద్యం దుకాణంలో కల్తీ మద్యం లభించడంతో కేసు నమోదు చేశారు. సుమారు 30.. 90 ఎంఎల్ బాటిళ్లలో కల్తీకి పాల్పడినట్లు అధికారులు తెలిపారు.